# అభివృద్ధి పథంలో నాగిరెడ్డిగూడెం

**• రూ.1.30కోట్లతో అభివృద్ధి • గ్రామంలో సకల సౌకర్యాల కల్పన**

పాలకవీడు, అక్టోబర్ 8 : మండలంలోని ముఖ్యమైన గ్రామ పంచాయతీల్లో నాగిరెడ్డిగూడెం ఒకటి. ఈ గ్రామ పంచాయతీలో బెట్టెగూడెం ఆవాస గ్రామంగా ఉంది. ప్రభుత్వం నుంచి మంజూరైన నిధులతో పాటు, ఎమ్మెల్యే శానం పూడి సైదిరెడ్డి సహకారంతో మంజూరైన నిధులతో గ్రామం ప్రగతి పథంలో ముందుకు సాగుతున్నది. 1206కు పైగా జనాభా, 8వార్డులు గల గ్రామంలో ఇప్పటి వరకు మంజూరైన రూ.1.30కోట్లతో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నది.

సెగ్రిగేషన్ షెడ్‌లో సేంద్రియ ఎరువు తయారు చేస్తున్న సిబ్బంది

### గ్రామంలో చేపట్టిన పనులు

- పల్లె ప్రగతిలో భాగంగా గ్రామంలో రూ.2.50లక్షలతో ప్రతి వార్డులో వీధిలో ఎల్ఈడీ బల్బుల ఏర్పాటు.
- డీఎంఎఫ్‌టీ, ఎస్‌డీఎఫ్, ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.1.10కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, గ్రామాభివృద్ధి నిర్మాణాలు
- రూ.2.10లక్షలతో సెగ్రిగేషన్ షెడ్ నిర్మాణం
- రూ.11.50లక్షలతో గ్రామంలో వైకుంఠ ధామం
- రూ.2లక్షలతో ఆహ్లాదకరమైన ప్రకృతి వనం
- రూ.80వేలతో క్రీడాప్రాంగణం
- రూ.9లక్షలతో ట్రాక్టర్, ట్రాలీ, వాటర్ ట్యాంకర్ కొనుగోలు చేసి గ్రామంలో ప్రతి రోజూ చెత్త సేకరణ, హరితహారంలో నాటిన మొక్కలకు నిరంతరం నీటి సరఫరా
- ఆవాస గ్రామమైన బెట్టెగూడెంలో మినీ అంగన్‌వాడీ అర్హతను పెంపొందించి పెద్ద అంగన్‌వాడీ పాఠశాల ఏర్పాటుతో గర్భిణులు, బాలింతలు చిన్నపిల్లలు ఎంతో లబ్ధి పొందుతున్నారు..

### సంక్షేమ కార్యక్రమాలు

- గ్రామంలో 20మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి , చెక్కుల రూపంలో రూ.20లక్షలు
- సీఎంఆర్ఎఫ్ నిధులు 22మందికి రూ.9లక్షలు
- ఒక రైతు చనిపోగా బీమా పథకం కింద రూ.5లక్షలు మంజూరు
- గ్రామంలో 156మందికి, వృద్ధాప్య, వితంతు , దివ్యాంగులకు, ఒంటరి మహిళలకు ప్రభుత్వం ఆసరా పథకంతో పింఛన్లు పంపిణీ
- గ్రామంలో యాదవ కుటుంబాలకు 30యూనిట్లు గొర్రెల పంపిణీ

గ్రామంలో క్రీడాప్రాంగణం

### గ్రామాభివృద్ధే ధ్యేయం

సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి నేను బీఆర్ఎస్‌లో చేరా. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నా. మా గ్రామంతో పాటు ఆవాస గ్రామమైన బెట్టెగూడెంలో పారిశుధ్యానికి, పచ్చదనానికి, ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నా. పల్లె ప్రగతి, హరితహారం ద్వారా గ్రామంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తున్నాం.

**– సర్పంచ్ మునగాల మాధవీసైదిరెడ్డి**

## కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన వారికి ఎమ్మెల్యే సన్మానం

చింతలపాలెం, అక్టోబర్ 8 : మండలంలోని తమ్మవరం గ్రామ వ్యవసాయ కుటుంబానికి చెందిన యువకులు మల్‌రెడ్డి తిరుపతిరెడ్డి, చీమల వేణుగోపాల్‌రెడ్డి ఇటీవల వెలువడిన కానిస్టేబుల్ ఫలితాల్లో ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా వీరిని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి హైదరాబాద్‌లో నివాసంలో సన్మానించారు. కష్టపడి చదివితే విజయం దరిచేరుతుందని పేర్కొన్నారు.

చింతలపాలెం : కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన తిరుపతిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

### కరక్కాయలగూడెంలో

హుజూర్‌నగర్ : ఇటీవల వెలువడిన కానిస్టేబుల్ ఫలితాల్లో ఉద్యోగాలు సాధించిన మండలంలోని కరక్కాయలగూడెం గ్రామానికి చెందిన పిల్లుట్ల సాయి, పవన్, నవీన్‌ను జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ కీత జయమ్మాధనమూర్తి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధించే దిశగా పయనించాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కస్తాల కోటమ్మ రామయ్య, మాజీ వైస్ ఎంపీపీ మల్లేపల్లి వీరబాబు, వార్డు మెంబర్ విజయ్ పాల్గొన్నారు.

## దళితుల అభివృద్ధి ఓర్వలేకే ప్రతిపక్షాల కుట్రలు

**• బీఆర్ఎస్ యూత్ నాయకుడు సతీశ్**

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ యూత్ నాయకుడు పెరుమాళ్ల సతీశ్

పాలకవీడు, అక్టోబర్ 8 : సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దళితబంధు పథకంతో అభివృద్ధి చెందుతున్న దళిత కుటుంబాలను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు కుట్రలు చేస్తూ దళితుల మధ్య చిచ్చు పెడుతున్నాయని బీఆర్ఎస్ యూత్ నాయకుడు పెరుమాళ్ల సతీశ్ విమర్శించారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన పార్టీ ఎస్సీ సెల్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా సీఎం కేసీఆర్ దళితుల ఆర్థికాభివృద్ధికి దళితబంధు పథకం ప్రవేశపెట్టి విడుతల వారీగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారన్నారు. ఈ పథకం అమలైతే తమకు పుట్టగతులు ఉండవవని బెంబేలెత్తుతున్న ప్రతిపక్షాలు దళితుల మధ్య చిచ్చుపెడుతూ రాక్షసానందం పొందుతున్నాయని విమర్శించారు. వాస్తవాలు తెలుసుకుని దళితులంతా ప్రతిపక్ష పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మంద నాగయ్యరాజు, సిద్దు, రాకేశ్, అశోక్, రవీందర్, విజయ్, సుందర్ పాల్గొన్నారు.

### దళితబంధు పథకంపై నీచ రాజకీయాలు తగవు

గరిడేపల్లి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దళిత బంధు పథకంపై నీచ రాజకీయాలు తగవని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి మచ్చ హుస్సేన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో దళితబంధును అమలు చేస్తుంటే ఎలాగైనా దీన్ని అడ్డుకుని రాజకీయ లబ్ధి పొందాలని కొన్ని రాజకీయ పార్టీల నాయకులు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు.

## సర్వారం వాసికి ఓయూ డాక్టరేట్

గరిడేపల్లి, అక్టోబర్ 8 : మండలంలోని సర్వారం గ్రామానికి చెందిన పాలూరి రాజయ్య, జోగమ్మ దంపతుల కుమారుడు అంజయ్య రసాయన శాస్త్ర విభాగంలో ఓయూ నుంచి డాక్టరేట్ సాధించాడు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ సిల్వర్ గోల్డ్, పెల్లాడియం నానో మెటీరియల్స్ అనే అంశంపై ప్రొఫెసర్ ఉమేశ్‌కుమార్ ఆధ్వర్యంలో చేసిన పరిశోధనలకు గాను డాక్టరేట్ వచ్చినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**CHANGE OF NAME**

ERGADENDLA HARI PRASAD S/O KRISHNAIAH E, H-NO:Plot no 72, Chithra Nagar, Opp Sangam Hotel, Anmagal, Hayath nagar, Pin-code:501505, have changed my name to ERUGADINDLA HARI PRASAD S/O ERUGADINDLA KRISHNAIAH.

NLG-

**PASSPORT LOST**

KALLURI SRAVAN REDDY S/O KALLURI PADMA REDDY, R/o: 2-19, Iskabavigudem, Madgulapally mandal, while I travelling from Home to Madgualapally I lost my original Passport no N7593565 and file number is HY1069018247915 in Madgualapally Village Surroundings.If found please Contact: 6300 720 205

NLG-

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**PASSPORT LOST**

GOURU RAJESH S/O GOURU VENKATESHWARLU, R/o:28-942, Vidya Nagar, Housing Board, Miryalaguda, lost my original Passport no B3744316 while I was traveling from my Home Vidya Nagar to Mro office Miryalaguda, I lost My Original Passport on the Way.If found please Contact : 9849 26 2222.

NLG-

**PASSPORT LOST**

SAJJALA RAVINDHAR REDDY S/O SAJJALA ABBI REDDY, R/o:6-2, Flat No 404, Durga nagar, Venkatadri Palem, while I travelling from Home Venkatardipalem to Miryalaguda I lost my original Passport no K4779379 in Venkatadripalem Vilalge Surroundings.If found please Contact 9849 339 423.

NLG-

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.

NT-320501-All

## గడ్డిపల్లి కేవీకేలో కొనసాగుతున్న శిక్షణ

గడ్డిపల్లి కేవీకేలో చిరుధాన్యాల విలువాధారిత ఉత్పత్తుల తయారీ గురించి వివరిస్తున్న శాస్త్రవేత్త సుగంధి

గరిడేపల్లి, అక్టోబర్ 8 : నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (నారమ్) – హైదరాబాద్ ఆర్థిక సహకారంతో షెడ్యూల్డ్ కులాలకు చెందిన యువతులకు చిరుధాన్యాలతో విలువాధారిత ఉత్పత్తుల తయారీపై గడ్డిపల్లి కేవీకేలో జరుగుతున్న ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం రెండోరోజు ఆదివారం కొనసాగింది. ఈ సందర్భంగా కేవీకే గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎన్.సుగంధి చిరుధాన్యాలతో విలువాధారిత ఉత్పత్తులను ఎలా తయారీ చేయాలి, వాటిని ఎలా నిల్వ చేయాలి, మార్కెట్ చేసుకునే విధానాలను గురించి వివరించారు. తదుపరి చిరుధాన్యాలతో విలువాధారిత ఉత్పత్తులపై జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని నారమ్ ప్రిన్సిపాల్ సైంటిస్టు, ఎస్సీ ఉప ప్రణాళిక చైర్మన్ డాక్టర్ ఎం.బాలకృష్ణన్ పరిశీలించారు. కార్యక్రమంలో కేవీకే ఇన్‌చార్జి పీసీ లవకుమార్, గడ్డిపల్లి, పొనుగోడు, కల్మల్‌చెర్వు గ్రామాలకు చెందిన 25 మంది యువతులు పాల్గొన్నారు.

## గౌడ్‌లు అన్ని రంగాల్లో రాణించాలి

**• మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్**

హుజూర్‌నగర్, అక్టోబర్ 8 : గౌడ్‌లు అన్ని రంగాల్లోనూ రాణించాలని మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘ అధ్యక్షుడు వల్లపుదాస్ కృష్ణ అన్నారు. పట్టణంలో ఆదివారం నిర్వహించిన కమ్యూనిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. హుజూర్‌నగర్‌లోని బీమ లింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్‌గా బెల్లంకొండ అమర్‌గౌడ్ ఎన్నిక ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. అనంతరం ఆలయ చైర్మన్ అమర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బెల్లంకొండ చిరంజీవి, ఉపేందర్, రాంమ్మూర్తి, తండు సాయిరాం, హుస్సేన్, నర్సింహారావు, గోవింద్, సత్యనారాయణ, నాగరాజు, సతీశ్, గుర్వయ్య పాల్గొన్నారు.

మేళ్లచెర్వు గ్రామశివారులో సామూహిక భోజనాలు చేస్తున్న గ్రామస్తులు

## సంబురంగా వనభోజన మహోత్సవం

మేళ్లచెర్వు / మఠంపల్లి, అక్టోబర్ 8 : మేళ్లచెర్వు మండల కేంద్రంలో వన భోజన మహోత్సవాన్ని పలువురు గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాక్టర్లు, బండ్ల మీద గ్రామ శివార్లకు వెళ్లి సామూహికంగా వన భోజనాలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పండాలని పూజలు చేశారు. అనంతరం ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మఠంపల్లి మండల కేంద్రంలో వన మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో గ్రామ పెద్దకాపు తాటికొండ వెంకట్‌రెడ్డి, సర్పంచ్ మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి

**• రైతుబంధు సమితి జిల్లా కమిటీ సభ్యుడు దర్గారావు**

పాలకవీడు, అక్టోబర్ 8 : సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని రైతుబంధు సమితి జిల్లా కమిటీ సభ్యుడు మలమంటి దర్గారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సీఎం కేసీఆర్ రైతుల గురించి ఆలోచించి సాగర్ ఆయకట్టుకు నీటిని విడుదల చేయడం హర్షణీయమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో వరుసగా 16సార్లు సాగుకు నీరు ఇవ్వడంతో పాటు, ప్రతీ సీజన్‌కు రైతుబంధు నిధులు విడుదల చేసి రైతులను ఆదుకొంటున్నారని తెలిపారు. సాగర్ నీటిని రైతులు పొదుపుగా వాడుకోవాలని సూచించారు.